31వ వసంతంలోకి
# చురకలు
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 11 డిసెంబర్ 2025 పేజీలు : 8

# రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలి

◆కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపి అర్వింద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 10 :** జగిత్యాల నియోజకవర్గంలోని పలు అభివృద్ధి, రోడ్ల విస్తరణ పనులను చేపట్టాలని కోరుతూ బుధవారం నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కలిసి విన్నవించారు. నియోజకవర్గంలో అనంతారం వద్ద లోలెవల్ బ్రిడ్జి వర్షకాలంలో నీటి మునిగి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే అంబారీపేట వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అభివృద్ధి పనుల విషయంలో మంత్రి నితిన్ గడ్కరీ సానుకూలంగా స్పందించినట్లు ఎంపి అర్వింద్ తెలిపారు.

### తొలి దశ పంచాయతీ
# ఎన్నికలకు సర్వం సిద్ధం



◆220 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు

◆ఎన్నికల డిస్ట్రిబ్యూట్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**చురకలు విలేకరి,మల్లాపూర్, డిసెంబర్ 10 :** స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మొదటి దశలో జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలంలోని 23 గ్రామ పంచాయతిలకు గురువారం పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ బుదవారం ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూట్ కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. మండలంలో మొత్తం 220 పోలింగ్ కేంద్రాలు, 650 పోలింగ్ సిబ్బంది, 130 పోలీస్ సిబ్బందితో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లను ఎన్నికల అధికారులు పూర్తీ చేశారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ జరుగుతుందని ఎన్నికల అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఉత్తర్వుల ప్రకారం గెలుపొందిన వారిని ప్రకటించనున్నారు.

### మొదటి విడత
# సర్పంచ్ ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి

◆ఎన్నికలు నిర్వహణకు 843 మంది పోలీస్‌లతో పటిష్ట బందోబస్తు

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 10 :** జిల్లాలో జరుగుతున్న మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం బీమారం, కోరుట్ల,మెట్ పల్లి లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లను అదనపు ఎస్పీ శేషాద్రినిరెడ్డితో కలిసి సందర్శించారు. ఈ యొక్క డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నుండి ఆయా ప్రాంతాలకు ఎర్పాట్లు నిర్వహించడం జరిగిందని, అదే స్ఫూర్తితో సర్పంచ్ ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా నిర్వహిస్తామన్నారు. మొదటి విడతకు సంబంధించి 1172 పోలింగ్ కేంద్రాల లో పోలింగ్ జరుగుతుంది అని దీనికి సంబంధించి (843) మంది పోలీసు సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారన్నారు. పటిష్ట ఎస్కార్ట్ తో పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించడం జరుగుతుందని, (46) రూట్స్ లలో సిబ్బంది అప్రమత్తంగా ఉంటారని, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, సైకింగ్ ఫోర్స్ టీమ్స్, ఎస్.ఐ లతో పెట్రోలింగ్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎన్నికలలో పోలీసుల విధి విధానాలపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి దిశానిర్దేశం చేశామని,పౌరుల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ప్రతి ఓటరు తమ ఓటును స్వేచ్ఛగా వినియోగించుకునే ఏర్పాట్లు చేయడం, ఎన్నికల సామగ్రిని పటిష్ట పోలీస్ బందోబస్త్ మధ్య తరలించడం జరిగిందని, ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూటు మొబైల్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గతంలో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు జరిగిందన్నారు. ఓటర్లు ఎవ్వరూ కూడా సెల్ ఫోన్లు, మందుగుండు సామాగ్రి,ఇంక్ బాటిల్స్, వాటర్ బాటిల్స్, పోలింగ్ బూతు లోనికి తీసుకువెళ్లారాదని, సెల్ఫీలు దిగడం నిషేధమన్నారు. ఎవరైనా చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఎన్నికల సంఘంచే జారీ చేయబడిన నియమాలను పక్కగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, డిఎస్పీలు వెంకటరమణ, రాములు, సిఐలు, ఆర్ఐలు, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### దళిత,గిరిజన,ఆదివాసీలకు
# ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం

◆ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడు పూలాజీ బాబా

◆ప్రభుత్వపరంగా కల్పించాల్సిన సదుపాయాలు కల్పిస్తాం

◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**చురకలు విలేకరి,రాయికల్, డిసెంబర్ 10 :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టినప్పటి నుండి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలలో నిరుపేదలైన దళిత,గిరిజన, ఆదివాసీలకు మొదటి ప్రాధాన్యం కల్పిస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం రాయికల్ మండలంలోని బోర్నపల్లి గ్రామం మరాఠా కాలనీలో సద్గురు పూలాజీ బాబా ఆధ్యాత్మిక సత్సంగ్ వార్షిక మహోత్సవ వేడుకలకు మాజీ మంత్రి జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరాఠాలు అత్యంత భక్తి శ్రద్ధలతో కొలిచే ఆరాధ్య సద్గురు పూలాజీ బాబా

2లో

### నిబంధనల ప్రకారం
# ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి

◆కలెక్టర్ కోయ శ్రీహర్ష

◆మొదటి విడత పంచాయతీ ఎన్నికలు జరిగే మండలాల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలనుపరిశీలించిన జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** పంచాయతీ ఎన్నికల్లో నిబంధనల ప్రకారం ఎన్నికల సిబ్బంది తమ విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మొదటి విడత పోలింగ్ జరిగే మంథని,ముత్తారం,రామగిరి, కమాన పూర్,కాల్వ శ్రీరాంపూర్,మండలాల లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ ,మొదటి విడత పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 11 న జరుగుతున్నాయని, ఎన్నికల సిబ్బంది శిక్షణ కార్యక్రమాల్లో చెప్పిన విధంగా నిబంధనలు పాటిస్తూ తమ విధులను కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఎక్కడ ఎటువంటి అలసత్వం జరగడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం

2లో

## ఎన్నికలు సజావుగా సాగేలా ఏర్పాట్లు పూర్తి

**-జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** పెద్దపల్లి జిల్లాలోని ఐదు మండలాల్లో అనగా కమాన్ పూర్ రామగిరి ముత్తారం కాల్వ శ్రీరాంపూర్ మంథని మండలాల్లో ని గ్రామపంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చయ్య పేర్కొన్నారు. బుధవారం ఆయన కమాన్ పూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలోని పోలింగ్ బూత్లను అలాగే పెంచికలపేట లోని పోలింగ్ జరిగే ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వీరపుచే మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో మొదటి విడుదల నాలుగు గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని పేర్కొన్నారు. 685 మంది వార్డు సభ్యులు పోటీలో ఉన్నారని 211 వార్డులు ఏకగ్రీవం అయ్యాయని ఆయన స్పష్టం చేశారు. ఈ ఎన్నికల్లో 2248 మంది పోలింగ్ సిబ్బంది పాల్గొంటున్నారని అన్నారు. 14 జోన్లు 56 రూట్లు ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. జోనల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తారని తెలియజేశారు. సిబ్బందికి ఓటర్లకు కూడా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవడం జరిగిందని స్పష్టం చేశారు. గురువారం జరిగే ఎన్నికల్లో 1,45,000 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారని అన్నారు. ఆయన వెంట డి ఎల్ పి ఓ కొమురయ్య,ఎంపీడీవో సాదినేని ప్రియాంక ,ఎం పి ఓ సౌమ్య కమాన్ పూర్ కార్యదర్శి అల్వాల మారుతి తదితరులు ఉన్నారు.

## ఎన్నికలకు సర్వం సిద్ధం

**-ఎన్నికల విధులకు 152 పిసిఓఎస్‌లు, 243 ఓపిఓఎస్‌లు**

**-అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం**



**చురకలు విలేకరి, కోరుట్ల, డిసెంబర్ 10 :** కోరుట్ల నియోజక వర్గంలో నేడు జరగనున్న గ్రామ పంచాయితీ ఎన్నికలకు జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. నియోజకవర్గ పరిధిలోని కోరుట్ల, మెట్పల్లి, ఇబ్రహీపట్నం, మల్లాపూర్, కథలాపూర్ మండలాల్లోని వివిధ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల విధుల నిర్వర్తించడానికి 152 సిఓఎస్లు, 243 ఓపిఓఎస్లను నియమించారు. కోరుట్ల మండలంలోని 15 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు, 152 వార్డు మెంబర్ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా, 32 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవం కాగా, 120 వార్డు స్థానాలకు నేడు పోలింగ్ జరగనుంది.

## అయ్యప్ప స్వామి మహాపడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు, భజన సంకీర్తనలు**



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, డిసెంబర్ 10 :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామనికి చెందిన అవుట్ల లక్ష్మణ్ బుధవారం మెట్ పల్లి అయ్యప్పస్వామి దేవాలయంలో 18వ సారి మాలధారణ చేసుకుని ఆలయంలో మహపడిపూజను చేసుకోగ గురుస్వామి సౌడల వినోద్ కరకమములచే గణపతి, సుబ్రహ్మణ్యం కలిశ, గంట, అయ్యప్ప స్వామి అభిషేకాలు, అయ్యప్ప స్వామి అష్టోత్తర, స్వామి వారి 18 మెట్ల పూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్ట మైన వేటతుల్లి ఆట ఆడారు.18వ దీక్ష సందర్భంగా ముద్రవాడి (దర్శదడం), కొబ్బరి చెట్టును స్వీకరించారు.పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది. పూజ కార్యక్రమలలో ఆలయ వ్యవస్థాపకులు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,బిజెపి నాయకులు డాక్టర్ చిట్నేని రఘు, నాయకులు జువ్వాడి కృష్ణ రావు, కోమిరెడ్డి విజయ్ అబాద్,మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్,అలయకార్యనిర్వహహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, ఆలయ కమిటి అధ్యక్షుడు దోమ్మటి ప్రవిణ్,అలయకమిటి ఉపాధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,బసెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

### దళిత,గిరిజన,ఆదివాసీలకు

# ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యం



**మొదటి పేజీ తరువాయి...**ప్రత్యేక పూజోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక,ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర,ఇతర రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు,బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు.సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు. వ్యవసాయ,ఇతరేతర పనుల నిమిత్తం బోర్నపల్లి గ్రామానికి వచ్చిన మరాఠాలు మీ కాలనీలో ప్రభుత్వపరంగా కనిపించాల్సిన సదుపాయాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కల్పిస్తానని అన్నారు.ఆదివాసి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇంటి నిర్మాణం చేపట్టేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. గోదావరి తీర ప్రాంతంలో ఉన్న బోర్నపల్లి గ్రామంతోపాటు రాయికల్ మండలం అభివృద్ధి చెందుతాదనే సంకల్పంతో బోర్నపల్లి వంతెన నిర్మాణం చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకురాగా బ్రిడ్జ్ మంజూరు చేశారని బోర్నపల్లి,కమ్మునూరు బ్రిడ్జిల నిర్మాణం దగ్గరుండి పర్యవేక్షించానని తెలిపారు.బోర్నపల్లి గ్రామానికి అనుబంధ గ్రామమైన జగన్నాథ్ పూర్,బోర్నపల్లి గ్రామాలను కలుపుతూ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత మంత్రి అడ్లూరికి వినతి పత్రం అందించగా బ్రిడ్జ్,రహదారి నిర్మాణానికి 17.50 కోట్ల నిధులు మంజూరుకు జీ ఓ 207 ఉత్తర్వులు జారీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు చంద్ర కృష్ణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,నాయకులు కోడిపెల్లి ఆంజనేయులు, తంగెళ్ల రమేష్,జలపతి,కొయ్యేడి మహిపాల్, లక్ష్మణ్,సత్యం, మోతిరాం,ఆత్మరామ్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

### నిబంధనల ప్రకారం

# ఎన్నికల సిబ్బంది విధులు నిర్వహించాలి



**మొదటి పేజీ తరువాయి...** చేశారు.నిబంధనలు అతిక్రమిస్తూ విధులు నిర్వహించ కూడదని,ఎక్కడ ఎటువంటి వివాదాలు లేకుండా సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాలని,ఎలాంటి లోటుపాట్లు, గందరగోళానికి తావులేకుండా సిబ్బందికి పోలింగ్ సామాగ్రిని పక్కాగా అందించాలని, చెక్ లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామాగ్రి అందినదా, లేదా అన్నది జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కలెక్టర్ అన్నారు.పోలింగ్ సిబ్బందితో పాటు ఓటింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించే పోలీసు సిబ్బందిని తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనాలను పరిశీలించి, సకాలంలో నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సిబ్బంది చేరుకునేలా పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు.పోలింగ్ సామాగ్రి, ప్రత్యేకించి బ్యాలెట్ పేపర్లు తరలించే సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీసులతో కూడిన బందోబస్తు ఉండాలని తెలిపారు. ఎన్నికల విధిని నిర్వహించే సిబ్బందికి గ్రామ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శు లు, ఎంపిడిఓ లు అవసరమైన తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం,భోజన వసతి, ఎలక్ట్రిసిటీ, వాహనాలు ఇతర అన్ని వసతులు కల్పించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏసిపి రమేష్,జడ్పీ సీఈవో నరేందర్,ఆర్డీవోలు గంగయ్య, సురేష్,ఎంపీడీవోలు, ఎం.పి.ఓ.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**-కొతపల్లి, కరీంనగర్ రూరల్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల పరిశీలన**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** మొదటి విడతలో గురువారం నిర్వహించునున్న గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సప్పతి ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న కరీంనగర్ రూరల్ మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను కరీంనగర్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు.అదేవిధంగా కొత్తపల్లి మండలానికి సంబంధించిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు.డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లోని ప్రతి కౌంటర్‌ను,ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు.ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే జోనల్,రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి ఏర్పాటు చేసిన భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. రూట్, జోనల్,నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని అన్నారు.కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# సదా మీ సేవలో ఉంటాను సర్పంచ్‌గా గెలిపించండి

**-గ్రామ పలు అభివృద్ధి పనులు కొరకై పాటు పడుతా గాలిపెల్లి భారతి మహేష్**




**చురకలు విలేఖరి,బుగ్గారం డిసెంబరు 10 :** జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం మద్దునూర్ గ్రామంలో సర్పంచ్ పోటీలో పాల్గొన్న అటువంటి అభ్యర్థి గాలి పెల్లి భారతి మహేష్ నన్ను అధిక మెజార్టీతో గెలిపిస్తే ప్రభుత్వం నుండి మన గ్రామ పలు అభివృద్ధి కొరకు పాటుపడతా నంటూ తెలిపారు.గత ప్రభుత్వంలో ఎంపిటిసిగా ఉన్నటువంటి మా భర్త మహేష్ ఉన్న సమయములో 25 లక్షలు ఫండ్స్‌తో ఐదు చోట్ల సిసి రోడ్లు 10 లక్షల ఫండ్స్‌తో రెండుచోట్ల డ్రైనేజీలు నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల ఆర్థిక సహాయాలు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పథకాలు 23 లక్షలతో సంఘ భవనాలు పద్మశాలి మరియు కాపు సంఘ భవనం అంగన్వాడి భవనం,ఒక కోటి రూపాయలతో స్కూల్ నిర్మాణ స్థలం కొనుగోలు పేదవారికి ఆర్థిక సహాయాలు ఇలాంటి చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలు మన మద్దునూర్ గ్రామం ప్రజలకు చేయడం జరిగింది. కాబట్టి మమ్మల్ని గుర్తించి నన్ను సర్పంచుగా గెలిపిస్తేఇలాంటి మరెన్నో పథకాల్లో ముందుకెళ్లి చేపిస్తానని హామీ ఇస్తున్నానని తెలిపారు.

# వార్డ్ అభ్యర్థి - ఐదు కోట్ల పనులకు హామీ

**-12వ వార్డులో కోటి రూపాయల పనులకు భరోసా**

**-బుగ్గారంలో కొనసాగుతున్న రసవత్తర రాజకీయాలు**



**చురకలు విలేఖరి,బుగ్గారం డిసెంబరు 10 :** ప్రస్తుతం జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని 12 వ వార్డ్ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి ఐదేండ్లలో గ్రామానికి ఐదు కోట్ల అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని హామీ ఇస్తున్నారు. తాను పోటీ చేస్తున్న 12వ వార్డులో రెండేండ్ల లోపు ఒక కోటి రూపాయల అభివృద్ధి పనులు చేసి క్లిష్టమైన ప్రజా సమస్యలు తీరుస్తానని వార్డ్ ప్రజలకు ఆయన భరోసా ఇస్తున్నారు.గత పాలకులు పడమటి వాడపై పగ బట్టి ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదని ఆయన ఆరోపించారు. పడమటి వాడ ప్రజల సమస్యలు వర్ణనాతీతం అన్నారు. అందుకే ఈప్రాంత అభివృద్ధి కోసం తప్పనిసరి పరిస్థితిలో తాను వార్డ్ సభ్యునిగా పోటీ చేయాల్సి వచ్చిందన్నారు.త్వరలోనే వార్డు ప్రజలకు, గ్రామానికి తాను చేయబోయే పనుల పూర్తి వివరాలను విలేఖరుల సమావేశంలో ఒక కరపత్రం ద్వారా ప్రకటిస్తానని చుక్క గంగారెడ్డి బుధవారం విలేఖరులకు తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహాపడిపూజ

**-స్వామివారికి పంచామృత అభిషేకాలు**

**-భజన సంకీర్తనలు, వేటతుల్లి ఆట ఆడిన అయ్యప్పలు**

**-నారికేళం ,దర్మదండం స్వీకరించిన అవుట్ల లక్ష్మణ్**



**చురకలు విలేఖరి,ఇబ్రహింపట్నం డిసెంబరు 10 :** జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పటణంలో ఇబ్రహింపట్నం మండలంలోని ఎర్దండి గ్రామనికి చెందిన అవుట్ల లక్ష్మణ్ బుధవారం అయ్యప్పస్వామి దేవలయంలో 18వ సారి మాలదారణ చేసుకుని అలయం లో మహపడిపుజను చేసుకోగ గురుస్వామి సొడల వినోద్ కరకమములచే గణపతి,సుబ్రహ్మణ్యం కలిశ,గంట,అయ్యప్ప స్వామి అభిషేకాలు,అయ్యప్పస్వామి అష్టోత్తర, స్వామివారి 18మెట్లపూజ కార్యక్రమం, అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు నిర్వహించారు.భక్తులు అయ్యప్ప స్వామి దీక్ష పరులు భజన సంకీర్తనలు అలరించాయి.పూజా కార్యక్రమం అనంతరం స్వామివారికి ఎంతో ఇష్టమైన వేటతుల్లి ఆట ఆడారు.18 వ దిక్ష సందర్భంగా ముద్రవాడి(దర్మదడం),కోబ్బరి చెట్టును స్వికరించారు.పూజా కార్యక్రమం అనతరం గురు సన్మానం జరిగింది.పుజ కార్యక్రమలలో అలయ వ్యవస్దాపకులు కల్వకుంట్ల విధ్యసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్,కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు,పిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు,బిజెపి నాయకులు డాక్టర్ చిట్నేని రఘ,నాయకులు జువ్వాడి కృష్ణ రావు,కోమిరెడ్డి విజయ్ అజాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ కున గోవర్ధన్, అలయకార్యనిర్వహహణ కమిటీ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, అలయకమిటి అధ్యక్షుడు దొమ్మటి ప్రవిణ్,అలయకమిటి ఉపధ్యక్షుడు అంకతి భరత్ కుమార్,బసెట్టి హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు

**చురకలు ప్రతినిధి కోరుట్ల డిసెంబర్ 10 :** కోరుట్ల పట్టణానికి చెందిన పోతుగంటి శ్రీనివాస్ గౌడ్ గోడీకే హర్షవర్ధన్ పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త నయీం కూతురు ఇటీవల అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు కృష్ణారావు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్,ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్, మాజీ కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# వెంకట రమణకు గ్లోబల్ ఐకాన్ అవార్డు



**చురకలు విలేకరి,జగిత్యాల,డిసెంబర్ 10 :** జగిత్యాల జిల్లా విశ్వ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు, సామాజిక సేవకుడు సంకోజి వెంకట రమణకు బుధవారం హైదరాబాద్లో జరిగిన కార్యక్రమం యందు వరల్డ్ హ్యూమన్ రైట్స్ డే సెలబ్రేషన్స్ సందర్భంగా సోషల్ జస్టిస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ కొప్పుల విజయకుమార్, మరియు డ్రగ్స్ అండ్ ఎన్ఫోర్స్మెట్స్ డిసిపి శ్రీనివాస రావు చేతుల మీదుగా గ్లోబల్ ఐకాన్ అవార్డు ను ప్రధానం చేశారు.ఈ అవార్డు తనకు మరింత బాధ్యతను పెంచిందని, భవిషత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందుంటానని అవార్డు గ్రహీత సంకోజి వెంకట రమణ అన్నారు.ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు,ఉపాధ్యాయ సంఘాల నాయకుడు ఏ వి ఎన్ రాజు,కందుకూరి నాగరాజు,న్యాయవాది బుసారపు శ్రీనివాస్ గౌడ్, పదాల సత్యం,దండే గోవర్ధన్,రామకృష్ణ, బొజ్జ శ్రీనివాసరావు,రాజ శేఖర్, మనోహర్ రెడ్డి చలిగల్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత



**చురకలు విలేకరి,బీర్‌పూర్,డిసెంబర్ 10 :** బీర్పూర్ మండలంలో వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో ఓ ద్విచక్ర వాహనం అక్రమంగా, నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న మద్యాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఆర్ఐ శ్రీనివాస్, జిపివో సుధాకర్, కానిస్టేబుల్ శేఖర్‌లు తెలిపారు.గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఆధ్వర్యం లో వాహనాలు తనిఖీ చేస్తున్న క్రమంలో టిఎస్219499 అనే ద్విచక్ర వాహనంపై తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని బీర్ పూర్ ఎస్ఐ రాజు తెలిపారు.

# సిక్కర్లు తొలగింపు ఉద్దేశ్య పూర్వకమేనా..?

**-జగిత్యాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో**

**ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ల స్టిక్కర్ల తొలగింపు**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 10 :** అవినీతి నిర్మూలనే ధ్యేయం గా అవినీతి నిరోధక శాఖ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతి ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసిబి టోల్ ఫ్రీ నంబర్ల సిక్కర్లను ఏర్పాటు చేయగా బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసిబి టోల్ ఫ్రీ నంబర్లు కన్పించకుండా స్టిక్కర్లను తొలగించడం జిల్లా కేంద్రంలో చర్చనీ యాంశంగా మారింది.ప్రభుత్వ కార్యాలయాల్లో ఏవరైనా లంచం అడిగితే 1064 నంబర్ను సంప్రదించాలని ఏసిబి అధికారులు ప్రత్యేక స్టిక్కర్లను ప్రభుత్వ కార్యాలయాల్లో ఏర్పాటు చేశారు.జగిత్యాల సబ్ రిజి స్టేషన్ కార్యాలయంలో ఎసిబి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిక్కర్లపై ఉన్న నంబర్లు కన్పించకుండా చించి వేయడం ఉద్దేశ్య పూర్వకంగా జరిగిందని పలువురు అభిప్రాయపడు తున్నారు. సిక్కర్ల తొలగింపుతో జగిత్యాల సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో అవినీతి వ్యవహారం ఎంతలా ఉందో అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు అంతా సిద్ధం

**-స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**
**-జగిత్యాల డీఎస్పీ డి. రఘు చందర్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, డిసెంబర్ 10 :** పంచాయితీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ప్రజలు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా గట్టి పోలీస్ బందోబస్తుతో అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ స్పష్టం చేశారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశం లోఆయన మాట్లాడారు.జిల్లాలో మొదటి విడత ఎన్నికలు కోరుట్ల నియో జక వర్గ పరిధిలో, జగిత్యాల నియోజకవర్గంలో రెండవ విడత,ధర్మపురిలో మూడవ విడత ఎన్నికలుజరగనుండగా, ఎన్నికలకు సంబంధించి అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశామని, గ్రామాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్స్, చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేశామని,ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన వారి పై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని,ఎటువంటి అల్లర్లకు గొడవలకు పాల్పడకుండా తమ గ్రామ సర్పంచులను గెలిపించుకోవాలని పోలీస్శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి ప్రచారం నిర్వహించుకోవాలని,ఓటర్లను ప్రలోభాలకు గురిచేయవద్దని పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి సిఐ రాంనర్సింహారెడ్డి, వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ లు పాల్గొన్నారు.

# బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలి

**-శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డా. బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రి**



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 10 :** బాల్యం నుంచే పిల్లలకు ఆధ్యాత్మిక చింతన అలవర్చాలని శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డా.బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ, తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ లు అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక రెడ్డి ఫంక్షన్ హాల్లో మహాభారత ప్రవచన మహాయజ్ఞం 5వ రోజు కార్యక్రమంలో జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాభారత ప్రవచన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా శృంగేరీ శారద పీఠం ఆస్థాన పండితులు డాక్టర్ బాచంపల్లి సంతోష్ కుమార్ శాస్త్రీ మాట్లాడుతూ మనకున్న కొద్ది సమయంలో భగవంతుని చింతనలో గడపాలన్నారు.వ్యర్థమైన విషయాలను వదిలి పెట్టాలని సూచించారు.పూజ గదిలో భగవంతుని ఎదురుగా కూర్చున్నప్పుడు మనస్సు ఆ దైవంపైనే ఉంచాలన్నారు.ప్రతి ఒక్కరూ భగవత్ చింతనకు కొంత సమయం కేటాయించుకోవాలని,ఆ సమయంలో ప్రళయం వచ్చినా భగవంతుడే పరిష్కారం చూపుతాడని నమ్మకం కలిగి ఉండాలన్నారు.అనంతరం తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకుని ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలన్నారు.దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, అందరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలన్నారు.ఈసందర్భంగా అందరూ మహాభారత ప్రవచన మహాయజ్ఞం కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టివి సూర్యం,వివిధ సత్సంగ్ బృందాలు, భక్తులు,మహిళలు పాల్గొన్నారు.

## అద్భుత ప్రతిభ కలిగిన బాలుడిని అభినందించిన ఎమ్మెల్యే గంగుల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** కరీంనగర్ నగరానికి చెందిన శ్రీ రుద్రాంశ్ విశ్వ అను రెండు సంవత్సరాల బాలుడు 386 వస్తువుల పేర్లు,వివిధ రాష్ట్రాల పేర్లు,దేశాల పేర్లు, శ్లోకాలు గుర్తించడం వల్ల బాలుడి ప్రతిభ గుర్తించి బాలుడికి "Kalams World Records%"వారు Extra Ordinary Grasping Power Genius Kid 2025 Achiever" అనే అవార్డ్ ఇటీవల ప్రకటించారు.ఐతే బాలుని తల్లితండ్రులు ఎమ్మెల్యే గంగులను వారి నివాసంలో నేడు కలిశారు. బాలుడు ఎమ్మెల్యే ను చూడగానే ఎమ్మెల్యే గంగుల అంటూ గుర్తు పట్టారు. సంతోషంతో ఎమ్మెల్యే గంగుల పిల్లాడిని ఎత్తుకున్నారు. ప్రపంచ పటంలోని దేశాలను అలవోకగా గుర్తించి వాటి పేర్లను ఎమ్మెల్యే కు బాలుడు తెలియచేశారు.అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా కలాం వరల్డ్ రికార్డు అవార్డుని బాలునికి అందజేసి అభినందించారు. అబ్బాయి భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి గొప్ప స్థాయిలో ఉండాలని వారు ఆకాక్షించారు.పిల్లాడిని తీర్చిదిద్దిన తల్లి తండ్రులను కూడా గంగుల అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల తో పాటు పిల్లాడి తల్లి తండ్రులు మాధురి శ్రవణ్ కుమార్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్, మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ, బిఆర్ ఎస్ నాయకులు మిడిదొడ్డి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహా రహిత సమాజం కోసం అవగాహన కార్యక్రమం




**చురకలు ప్రతినిధి కమాన్పూర్ డిసెంబర్ 10 :** బాల్య వివాహరహిత సమాజం నిర్మించే బాధ్యత అందరిపై ఉందని సుచరిత అన్నారు. మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి గ్రామంలో అలీఫ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘ సభ్యులకుబాల్యవివాహ నిరోధకచట్టం 2006 అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా మహిళ సాధికారత కేంద్రం జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మాట్లాడుతూ బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 గురించి వివరించడం,బాల్య వివాహం చేసుకున్న వారికి విధించే శిక్షణ గురించి వాటి యొక్క నష్టాలను గురించి వివరించడం జరిగింది, మరియు మానవ అక్రమ రవాణా వాటి యొక్క అర్థాలను వివరిస్తూ, బేటి బచావో బేటి పడావో యొక్క ప్రాముఖ్యతను ఆడపిల్ల చదువు ప్రాముఖ్యత గురించి వివరించడం జరిగింది.18 సంవత్సరాలు నిండక ముందు పెళ్లి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక శారీరక ఆర్థిక అనర్థాలను గురించి వివరించడం జరిగింది ఒక ఆడపిల్ల పుట్టడం బ్రతకడం ఎదగడం చదవడం దాని యొక్క నినాదాన్ని వివరించడం జరిగింది మరియు లింగ సమానత్వం మరియు 100, 1098, 181, 112, 14446 మొదలైన టోల్ ఫ్రీ నెంబర్ల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వివోఏలు, ఎమ్మెస్ఎంఇ కౌన్సిలర్ విజయ, ఎస్ హెచ్ జి ఎస్ పాల్గొన్నారు.

## గణితం పట్ల విద్యార్థులు భయాన్ని వీడాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 10 :** గణితం పట్ల విద్యార్థులు భయాన్ని వీడాలని ప్రముఖ పిల్లల వైద్యులు డా. ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని భాగ్యరాజ్ ఫంక్షన్లో విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో అబాకస్, వేదిక్ మ్యాథ్స్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించగా, 500 మంది విద్యార్థులు పోటీ పరీక్షకు హజరయ్యారు. పోటీ పరీక్షల్లో 26 మంది విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా డా.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు మ్యాథ్స్ అంటే ఎంతో భయం ఉంటుందని,ఈ అబాకస్ నేర్చుకోవడం వలన పిల్లల్లో సృజనాత్మక శక్తి, జ్ఞాపకశక్తి పెంపొందించేందుకే కాకుండా మ్యాథ్స్ అంటే భయం వీడి ఉన్నతంగా ఎదగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి అజయ్ రెడ్డి,శ్రీహరి,సూరజ్ సాగర్,కిశోర్,నాగరాజు,విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు నిత్యవసరాల అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 10 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టులో ఇటీవలే జరిగిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు జగిత్యాల లేడిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో దీటి అంజయ్య పటేల్, నాగభూషణం, మల్లికార్జున్, శ్రీనివాస్, శ్రీధర్, వేణుమాధవ్, కైలాష్, అజీజ్, రమేష్, శ్రీనివాస్, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గాల ఎన్నిక



**చురకలు విలేకరి, జగిత్యాల, డిసెంబర్ 10 :** తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ 1104 యూనియన్ జగిత్యాల, మెట్పల్లి డివిజన్, సిటీ సర్కిల్ నూతన కార్యవర్గాలను బుధవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ప్రాంతీయ అధ్యక్షులుగా జి.చేరాలు, కార్యనిర్వహక అధ్యక్షులుగా టి.శ్యామ్, కార్యదర్శిగా అజీజ్ అహ్మద్, అదనపు కార్యదర్శిగా కెవి.రమణయ్యలను ఎన్నుకున్నారు. అలాగే జగిత్యాల డివిజన్ అధ్యక్షులుగా రవి శంకర్రావు, కార్యనిర్వహక అధ్యక్షులుగా మధుసూదన్, కార్యదర్శిగా రమణయ్య, అదనపు కార్యదర్శిగా శ్రీలత, మెట్పల్లి డివిజన్ అధ్యక్షులుగా లక్ష్మణ్, కార్యనిర్వహక అధ్యక్షులుగా రవీందర్, కార్యదర్శిగా సురేష్, అదనపు కార్యదర్శిగా వేణుగోపాల్, సీటి సర్కిల్ అధ్యక్షులుగా రాజేందర్ రెడ్డి, కార్యనిర్వహక అధ్యక్షులుగా శరత్ బాబు, కార్యదర్శిగా నాగరాజు, అదనపు కార్యదర్శిగా పి.రాజేందర్ లను ఎన్నుకున్నారు.

# మల్టీజోన్‌లో ఏసిటీఓలకు డిసిటిఓ ప్రమోషన్లు ఇవ్వండి

**-ముజాహిద్ హుస్సేన్**



**చురకలు విలేఖరి,కరీంనగర్, డిసెంబర్, 10 :** రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పని చేస్తున్న ఏ సిటీ ఓ లకు డి సిటిఓ ప్రమోషన్లు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో తెలంగాణ వాణిజ్య పనుల శాఖ రాష్ట్ర కమిషనర్ రఘునందన్ రావుకు కలిసి సంఘం పక్షాన రెప్రెసెంటేషన్ అందించటం జరిగింది చాలా రోజుల నుండి మల్టీ జోన్ వన్ లో పనిచేస్తున్న ఏసీటీవోలకు సంబంధించిన సీనియార్టీ అన్ని రకాల సక్రమంగా ఉంది కనుక వెంటనే సీనియారిటీని బట్టి ఖాళీగా ఉన్న డిసిటిఓ పోస్టులలో ఏ సి టి ఓ లకు వెంటనే ప్రమోషన్లు ఇచ్చినట్లయితే రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు ప్రొఫెషనల్ టాక్స్ రావడానికి కూడా అవకాశం ఉంటుంది కనుక చాలాసార్లు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ ఉద్యోగుల సంఘం పక్షాన రిప్రజెంటేషన్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కూడా గతంలో రిప్రజెంటేషన్లు ఇవ్వటం జరిగింది దాదాపు వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కు కూడా చాలాసార్లు రిప్రజెంటేషన్లు ఇవ్వటం జరిగింది ఇటీవల నూతనముగా పదవి బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ మరియు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ మరియు ఎక్సైజ్ శాఖ రెవిన్యూ ప్రిన్సిపాల్ సెక్రటరీ రఘునందన్ రావు చొరవ తీసుకొని ఉద్యోగులకు సంబంధించిన సీనియార్టీలను అన్నిటిని సక్రమంగా ఉండాలని ఆదేశాలు జారీ చేస్తూ మరియు రోస్టర్ ప్రకారం లిస్టులను సీనియార్టీని తయారు చేయాలని కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వటం పట్ల తెలంగాణ వాణిజ్యపనుల శాఖ కమిషనర్ రఘునందన్ రావు కు తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్‌తో పాటు ఉద్యోగ సంఘ నాయకులు ఎస్కే జలాలుద్దీన్ విక్టర్ పాల్ జి బిక్షపతి జగన్ మోహన్ రెడ్డి కమిషనర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ మల్టీ జోన్ టూ లో కూడా ఏసీటీవోలకు సంబంధించిన సీనియార్టీని వెంటనే చక్కదిద్ది వారి అందరిని కూడా మల్టీ జోన్ లో టూ లో ఉన్న ఏ సిటీవోలకు వెంటనే డి సి టి ఓ ప్రమోషన్లు ఇవ్వాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ రఘునందన్ రావుకు విజ్ఞప్తి చేశారు

# ఆగండి... మీ గుర్తులు మారాయి..

**-రాత్రిరాత్రే మారిన గుర్తులు**
**-వెంకట్రావుపల్లిలో అయోమయం**
**-చివరి క్షణంలో గుర్తులు మార్చిన అధికారులు**
**-యాధ్రుచ్ఛికమా? లేక కావాలనే చేసారా?**



**(కోరెం సుధాకర్ రెడ్డి, చురకలు ప్రతినిధి, హుజురాబాద్)**

హుజురాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామపంచాయతీ ఎన్నికల్లో "విచిత్రం" చోటుచేసుకుంది. ఈ నెల 17న ఇక్కడ ఎన్నిక జరగ నుంది.నామినేషన్ల ఉప సంహరణకు గడువు మంగళవారం ముగిసింది. చివరకు నలుగురు అభ్యర్థులు బరిలో బరిలో మిగిలారు.ఇందులో విజేందర్, పత్తి వనిత,మర్రి రవీందర్,ముద్దమల్ల లక్ష్మి ఉన్నారు.వీరికి ఎన్నికల గుర్తులు కేటాయిస్తున్నట్లు అధికారులు ప్రకటిం చారు.ఇందులో విజేందర్‌కు ఫుట్బాల్, పత్తి వనితకు,రవీందర్‌కు కత్తెర, లక్ష్మికి బ్యాటు కేటాయించినట్లు అధికారులు మొదట ప్రకటించారు.దీంతో ఎన్నికలకు సమయం దగ్గర పడు తున్నందున అభ్యర్థులు హుజురా బాద్‌కు వచ్చి ప్రింటింగ్ ప్రెస్‌లకు వెళ్లి తమ గుర్తుతో కరపత్రాలు ముద్రించు కున్నారు. కానీ ఎన్నికల అధికారులు బుధవారం ఉదయం ఒక్కసారిగా గుర్తులను మార్చినట్లు తిరిగి సమాచారం ఇచ్చారు.కాగా విజేందర్‌కు ఉంగరం,వనితకు కత్తెర,రవీందర్‌కు బ్యాటు,లక్ష్మికి ఫుట్‌బాల్ కేటాయిస్తున్నట్లు తెలిపారు.దీంతో అయోమయం నెలకొంది.కరపత్రాలు ముంద్రించిన తర్వాత అధికారులు నిర్ణయం మార్చుకుని గుర్తులు మార్చడం పట్ల విస్మయం వ్యక్తమైంది.ఎలాంటి అయోమయం లేకుండా క్లారిటీగా గుర్తులు కేటాయించాల్సి ఉండగా అధికారులు గుర్తులను ఎందుకు మార్చారు?అయోమయానికి ఎందుకు గురయ్యారు? అభ్యర్థులను ఎందుకు అయోమయానికి గురి చేసారు?అన్నది ప్రశ్నార్థకంగా మారింది.ఇది యాదృచ్ఛి కమేనా? లేక రాజకీయ ఒత్తిళ్లతో గుర్తులు మార్చారా?అన్నది చర్చనీయాంశమైంది.

**సిర్సపల్లిలోనూ ఇలాగే..**

హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామంలోనూ ఇలాగే జరిగింది.ఇక్కడ పోల్సాని రామారావు,తూముల వెంక ట్రావు ఇద్దరూ పోటీ చేస్తున్నారు. అయితే రామారావుకు మొదట ఉంగరం గుర్తు కేటాయించి తదనంతరం కత్తెర కేటాయించారు.తూముల వెంకట్రావుకు మొదట కత్తెర కేటాయించి తదనంతరం ఉంగరం కేటాయించారు.అలాగే ఇక్కడ వార్డు సభ్యుల గుర్తులను కూడా అధికారులు మొదట కేటాయించి మార్చేశారు.అధికారులు నియమ నిబంధనలు స్పష్టంగా తెలుసుకోకుండా మార్చడం,అభ్యర్థులను అయోమయానికి గురి చేయడం ఏమిటని ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు.

### మానవహక్కుల దినోత్సవం సందర్భంగా

# చట్టాలపై అవగాహన సదస్సు

**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల (కుమార్ వాడి) లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ మాట్లాడుతూ ప్రతి మనిషికి రాజ్యాంగము హక్కులను ప్రసాదించిందని ఇలాంటి హక్కులను




కాపాడుకోవడానికి చట్టాలు చేయబడ్డాయని కావున ప్రతి విద్యార్థి తన యొక్క హక్కులను కాపాడుకోవడం కోసం చట్టాలపై అవగాహన పెంచుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు,కష్టపడి చదువుకొని వివిధ రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ చట్టాలపై అవగాహన కల్పించి ఎవరైనా అసభ్యంగా ప్రవర్తించిన తల్లిదండ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని తెలియజేయాలని కోరారు, ఎటువంటి చట్టపరమైన సమస్య అయినా 15100 కు కాల్ చేసి న్యాయపరమైన సలహా పొందవచ్చు అని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్ తో పాటు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

## ప్రజాభిప్రాయ సేకరణ పనులను పరిశీలించిన ఆర్జీ-3, జిఎం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** సింగరేణి రామగుండం-3 ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణ సంబంధించి తగిన ఏర్పాట్లను చేయాలని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అన్నారు.బుధవారం ఆయన స్థానిక జెఎన్ టియుహెచ్ (మంథని) కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.వారితోపాటు ఎస్వోటు జిఎం యం. రామ్మోహన్, పర్యావరణ అధికారి పి.రాజారెడ్డి, క్వాలిటీ డిజియం బి.వి.సత్య నారాయణ, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఏరియా సర్వే అధికారి జనార్ధనరెడ్డి, ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షబ్బిరుద్దీన్, డివైపిఎం వి.సునీల్ ప్రసాద్, ఫారెస్ట్రీ అధికారి మేఘన, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

## పేద వితంతువులకు బట్టలు పంపిణీ



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** క్రిస్మస్ పండుగ సందర్భంగా పెద్దపల్లిలోని కల్వరి ప్రత్యక్షత ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో మానవతా దృక్పథంతో కూడిన కార్యక్రమం బుధవారం వైభవంగా జరిగింది. క్రీస్తు జననాన్ని పురస్కరించుకుని జరిగిన ఈ ఉత్సవంలో నిరుపేద వితంతువులకు కొత్త బట్టలు పంపిణీ చేశారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం పాస్టర్ బొంకూరి షెడ్రక్ క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందరరేగా పాస్టర్ మాట్లాడుతూ నిరుపేదలకు, నిస్సహాయులకు సాయం చేయడమే క్రీస్తు ప్రేమను ఆచరణలో పెట్టడం అన్నారు.శ్యామ్ సిస్టర్ రహేల ఈ సేవలో పాల్గొనడం తమకు దేవుడిచ్చిన గొప్ప బహుమతి అని తెలిపారు. సంఘ సభ్యులు ఈ పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయం చేసి, పేద వితంతువులకు బట్టలు అందజేయడంలో కీలక పాత్ర పోషించారని, మతపరమైన ఉత్సవాన్ని సేవా కార్యక్రమంతో కలిపి నిర్వహించినందుకు స్థానికులు మందిరాన్ని, పాస్టర్ షెడ్రక్, సిస్టర్ రహేలను అభినందించారు.

## సర్పంచ్ అభ్యర్థుల భవితవ్యం తేలేది నేడే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** కమాన్‌పూర్ మండలంలో మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు గురువారం జరగనున్నాయి. గురువారం రోజున అభ్య ర్థుల భవితవ్యం తేలనుంది. మండలంలోని కమాన్ పూర్, గుండారం, జూలపల్లి, పెంచికలపేట, సిద్ది పల్లె, గొల్లపల్లి, రొంపి కుంట ,నాగారం, పీరా పల్లి గ్రామాల్లో గ్రామపంచాయతీ ఎన్నికలు జరగనున్నాయి. 9 గ్రామ పంచాయతీలకు గాను 46 మంది సర్పంచ్ అభ్యర్థులు అలాగే 253 మంది వార్డు సభ్యులు బరిలో ఉన్నారు. ఇప్పటికే ఆయా గ్రామ లకు పోలింగ్ సిబ్బంది చేరుకున్నారు.ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు ఎన్నిక జరగనుంది అనంతరం రెండు గంటలకు లెక్కింపు ప్రారంభం కానుంది. ఉదయం నుండి జిల్లా పరిషత్ పాఠశాలలో సిబ్బందిని తమ తమ గ్రామాలకు కేటాయించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డిపిఓ పరిశీలించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కమాన్ పూర్ ఎస్సై ప్రసాద్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు.

# గ్రామాల ముఖచిత్రాన్ని మార్చింది మోదీ ప్రభుత్వమే

**-దశాబ్దాల కాంగ్రెస్ పాలనలో పల్లెల్లో కనీస వసతులు కరువు**

**-పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో సర్పంచుల బతుకులు ఆగమయ్యాయి**

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** దశాబ్దాలు దేశాన్ని రాష్ట్రాన్ని ఏలిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేని దుస్థితులు ఉన్నాయని, 2014 లో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పంచాయతీల పటిష్టత, గ్రామ స్వరాజ్యం కోసం ఎంతో కృషి చేసి, గ్రామాల ముఖచిత్రాన్ని మార్చిందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ 55 ఏళ్ళు దేశాన్ని ఏలిన కాంగ్రెస్ గ్రామాల అభివృద్ధి , ప్రజల సమస్యల పరిష్కారం కోసం చేసిందేమీలేదని విమర్శించారు. గ్రామాల్లోని మహిళల ఆత్మగౌరవం కోసం ఆలోచన చేయలేని స్థితిలో కాంగ్రెస్ పాలన కొనసాగిందన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు రోడ్లు, మురికి కాలువలు,వీధి దీపాలను ఏర్పాటు చేయడంలో దశాబ్దాల కాంగ్రెస్ సర్కార్ విఫలమైందన్నారు. కాంగ్రెస్ పాలనలో నిర్వీర్యమైన పంచాయతీలను,గ్రామాలను పటిష్టం చేయడానికి కేంద్రంలోని మోదీ సర్కార్ ఎంతో కృషి చేసిందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించే లక్ష్యంతో,గ్రామాల రూపురేఖలు మార్చే ఆశయంతో పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో అంతర్గత రోడ్లు, మురికి కాలువలు,వీధి దీపాలు , సెంట్రల్ లైటింగ్,డంపింగ్ యార్డ్ , స్మశాన వాటికలు,అంగన్వాడి కేంద్రాలు, పల్లె ప్రకృతి వనాలు,రైతు వేదిక లాంటి ఎన్నో ప్రధానమైన పనులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో మహిళలు ఆత్మగౌరవంతో జీవించడానికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, కట్టెల పొయ్యి బాధల నుండి మహిళలకు విముక్తి కల్పించాలనే ఉద్దేశంతో ఉజ్వల గ్యాస్ యోజన పథకాన్ని తీసుకో వచ్చిన ఘనత మోది ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.నేడు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులన్నీ కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నాయని తెలిపారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచుల జీవితాలతో ఆడుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కోసం నిధులు ఇస్తే,ఆ నిధులను పక్కదారి పట్టించిన చరిత్ర గత కెసిఆర్ సర్కార్ కి ఉందని విమర్శించారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక సర్పంచులు ఆత్మహత్యలు చేసుకునే దయనీయ పరిస్థితులు బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో వచ్చాయని తెలిపారు.రెండేళ్ల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సర్పంచ్లను ఆదుకుంటామని,గ్రామ పాలన వ్యవస్థను గాడిలో పెడతామని ఊదరగొట్టు మాటలు చెప్పిందే తప్ప ఆచరణలో చేసిందేమీ లేదన్నారు. అప్పుల పాలైన సర్పంచుల బాధలను పట్టించుకోకుండా,రెండేళ్లుగా గ్రామ పాలనా వ్యవస్థను గాలికి వదిలేసి, పంచాయతీలకు ఒక్క రూపాయి ఇవ్వకుండా గ్రామాలను కాంగ్రెస్ సర్కార్ గోసపెట్టిందన్నారు.రెండేళ్ల కాలంగా గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేసిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నేడు కేంద్రం నుండి రావాల్సిన నిధులు,15వ ఆర్థిక సంఘం నిధుల కోసమే రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుంది తప్ప పంచాయతీల మీద ప్రేమతో కాదనే విషయాన్ని ప్రజలంతా గ్రహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాల్లో అభివృద్ధి పనులు,పంచాయతీ సిబ్బంది వ్యయ, నిర్వహణలు సర్దుబాటు చేసుకునే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. సొమ్ము ఒకరి దైతే సోకు మరొకరిది అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం ఉందని,పూర్తిస్థాయి కేంద్ర ప్రభుత్వం నిధులతో గ్రామాల్లో జరిగిన పనులకు నేటి కాంగ్రెస్ ,గత బిఆర్ఎస్లు తమ క్రెడిట్ అని గొప్పలు చెప్పుకొని ప్రజానీకాన్ని తీవ్రంగా మోసం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్,బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేయడం దండగని,బిజెపి అభ్యర్థులకు ఓటు వేస్తే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.కాంగ్రెస్ , బిఆర్ఎస్ మాయమాటలకు గ్రామ ప్రజలు మోసపోకుండా,జరుగుతున్న పంచాయతీ ఎన్నికల్లో బిజెపికి అవకాశం ఇవ్వాలని కోరారు. కరీంనగర్ పార్లమెంటు సభ్యులు, కేంద్రమంత్రివర్యులు బండి సంజయ్ గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని ,ఆ దిశగా పార్లమెంటు పరిధిలోని అన్ని గ్రామాలలో వందల కోట్ల నిధులు అభివృద్ధి పనుల కోసం మంజూరు చేయించారని ఆయన ఈ సందరరేగా గుర్తు చేశారు.గ్రామాల అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యమని, అందుకే పంచాయతీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# ఏపీపీ రాత పరీక్షను వాయిదా వేయాలి

**-తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, డిసెంబర్ 10 :** పంచాయతీ ఎన్నికల రోజే నిర్వహించే అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ఏపీపీ) రాత పరీక్ష వాయిదా వేయాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.బుధవారం అయన విలేకరులతోమాట్లాడుతూ.. వేలాది మంది గ్రామీణ ప్రాంత అడ్వకేట్లు ఏపీపీ రాత పరీక్షకు హాజరు కావాల్సి ఉందన్నారు.దీంతో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఓటు హక్కు వినియోగించే అవకాశాన్ని వారు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు.ఈనెల 14వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్ని కలు జరుగుతున్నాయని,అదే రోజు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాత పరీక్షలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహిస్తోందని ఆయన అన్నారు.ఏపీపీ రాత పరీక్షా కేంద్రాలను కేవలం హైదరాబాద్ లోనే నిర్వహిస్తుండటంతో వేలాది మంది గ్రామీణ ప్రాంతాల న్యాయవాదులు తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశాన్ని కోల్పోతున్నారని, ఓటు భారత రాజ్యాంగం కల్పించిన (ఆర్టికల్ 326) రాజ్యాంగ హక్కు అని, ప్రాథమిక హక్కు అని అన్నారు. న్యాయం కోసం పోరాడే న్యాయవాదుల సమస్య పట్ల వెంటనే స్పందించి ఎపిపి రాత పరీక్షను ప్రభుత్వం వెంటనే వాయిదా వేయాలని యువ న్యాయవాదులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ రిక్రూట్ మెంట్ బోర్డు పునరాలోచన చేయాలని న్యాయవాది ముక్కెర రాజు కోరారు.

# ఎర్రోజు దేవేందర్కు నివాళులర్పించిన సీపీ గౌష్ ఆలం



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** సోమవారం గుండెపోటుతో మరణించిన కరీంనగర్ ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ ఎర్రోజు దేవేందర్(53) పార్థివ దేహానికి కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌస్ ఆలం ఐపీఎస్ బుధవారంనాడు నివాళు లర్పించారు.కరీంనగర్లోని తీగలగుట్ట పల్లిలోని దేవేందర్ నివాసానికి చేరుకున్న సీపీ గౌష్ ఆలం, పార్థివ దేహంపై పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, దేవేందర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. శోకసంద్రంలో ఉన్న కుటుంబానికి,కుమారులకు ధైర్యం చెప్పారు.కమీషనర్తో పాటు ట్రాఫిక్ ఏసీపీ యాదగిరి స్వామి,ఇన్స్పెక్టర్ కరీముల్లాఖాన్,ఆర్.ఐ.కిరణ్ కుమార్ లతో పాటు కమీషనరేట్కు చెందిన పలువురు పోలీస్ ఉన్నతాధికారులు కూడా నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గట్ల రాజన్న నియామకం



**చురకలు ప్రతినిధి,హనుమకొండ డిసెంబర్ 10 :** సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా గట్ల రాజన్న ను నియామించినట్లు రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ పత్రిక ప్రకటనలో ప్రకటించారు.ములుగు జిల్లా ములుగు మండలం జంగాల పల్లి గ్రామానికి చెందిన గట్ల రాజన్న మరోజు వీరన్న సహచరుడు కుల ఉద్యమాల నిర్మాణంలో విశేష కృషి చేశారు కుల ఉద్యమాల తోపాటు బిసి ఉద్యమాలు దళిత బహుజన ఉద్యమాల నిర్మాణం లో రాష్ట్ర వ్యాప్తం గా చురుకుగా పనిచేస్తున్నారు.దళిత బహుజన రాజ్యాధికారం కోసం మారోజు వీరన్న సహచరునిగా ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోను తెలంగాణ ఉద్యమనిర్మాణంలో పని చేసారుమా రోజు వీరన్న మార్గంలోనే దళిత బహుజన రాజ్యాధికారం వస్తుందని నమ్మిన సిద్ధాంత కర్త అతని సేవలు సమాజానికి అవసరం గా భావించి సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా నియమించడం జరిగిందని సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఏష బోయిన సాంబయ్య యాదవ్ తెలిపారు.

## భీమా నగదు అందజేత



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ డిసెంబర్ 10 :** కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్ శ్రీ ఆంజనేయ పురుషుల పొదుపు సహకార సంఘం యొక్క సంఘ సభ్యులు సిల్ల రవి మరియు దాడి అశోక్ ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు వారికి భీమా డబ్బులు రావడం జరిగింది.దాడి అశోక్ మొత్తం 94,966 రూపాయలు వారి నామిని దాడి లక్ష్మీ (భార్య)కు,అలాగే సిల్ల రవికి మొత్తం 1,03,822 రూపాయలను వారి నామిని సిల్ల స్వరూప భార్య కు సమితి అధ్యక్షులు మాధన వీరయ్య , సంఘం అధ్యక్షులు చౌదరి పరశురాములు ,ఉపాధ్యక్షులు అగునూరి నరేష్ కుమార్, పాలకవర్గ సభ్యులు సిరిసిల్ల అంజయ్య చల్ల లక్ష్మణ్ జాప దేవేందర్ రెడ్డి చల్ల శ్రీనివాస్ గంజి సంజీవ్ చిందం మల్లేశం గుడిపాటి లక్ష్మారెడ్డి చిందం చంద్రయ్య తమన వేణి ఓదెలు సిల్ల పర్శయ్య మరియు సంఘం అకౌంటెంట్ అనుమాండ్ల ప్రవీణ్ సమక్షంలో ఇరువురి నామినీలకు భీమా డబ్బులు సంఘం అధ్యక్షులు అందజేయడం జరిగింది.

## చొప్పదండి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికలు-2025లో భాగంగా కరీంనగర్ జిల్లాలో మొదటి విడత పోలింగ్ జరగనున్న చొప్పదండి మండలం డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేశారు.ఈ కేంద్రాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే బుధవారం సందర్శించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లనున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడి ఎన్నికల సామాగ్రిని చెక్ లిస్ట్ ప్రకారం క్షుణ్ణంగా తనిఖీ చేసుకోవాలని తెలిపారు.ఏవైనా సమస్యలు ఉంటే జోనల్, రూట్ అధికారులకు తెలియజేయాలని సూచించారు.ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలను పాటిస్తూ ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు.

# పెద్దపల్లి మణుగూరు లైన్‌కు 400 కోట్లు విడుదల చేయాలి

**-పార్లమెంటులో గలమెత్తిన ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ డిసెంబర్ 10 :** పెద్దపల్లి నుండి మణుగూరు రైల్వే లైన్ కు 400 కోట్లు వెంటనే కేటాయించాలని పెద్ద పల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పార్లమెంట్లో గెలమెత్తారు.పెద్దపల్లిలో రైల్వే అభివృద్ధి, సెమీకండక్టర్ పరిశ్రమల కోసం ఎంపీ వంశీకృష్ణ గలమెత్తడం జరిగింది. పార్లమెంట్ ప్రశ్నోత్తర సమయంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిపై కీలక అంశాలను ఎంపీ లేవనెత్తారు. గత రెండు సంవత్సరాలలో అనేక రైల్వే ప్రాజెక్టులు మంజూరైన నేపథ్యంలో, తాజాగా రామగుండం-మణుగూరు మధ్య కొత్త రైల్వే లైన్‌కు అనుమతి లభించినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టుకు సుమారు రూ.4000 కోట్ల నిధులు అవసరమని రైల్వేశాఖ కోరినట్లు పేర్కొన్నారు.అలాగే కుందన్‌పల్లి ప్రాంతానికి దాదాపు రూ. 100 కోట్లు, కున్నారం ఫ్లైఓవర్ మరియు మంథని వంతెన నిర్మాణానికి సుమారు రూ. 80 కోట్ల నిధుల అవసరం ఉందని వివరించారు ఈ ప్రాజెక్టులపై స్పష్టమైన టైమ్‌లైన్లు ఏమిటని రైల్వే శాఖను ఎంపీ ప్రశ్నించారు. దీనికి స్పందించిన గౌరవ రైల్వే మంత్రి అన్ని ప్రాజెక్టుల పనులను త్వరలో ప్రారంభిం చేలా చర్యలు తీసుకుంటామని, లైన్ స్టేటస్ కూడా ఇప్పటికే అప్‌డేట్ అయ్యిందని సభకు తెలియ జేశారు.అదేవిధంగా, ఐటి మంత్రిగా పెద్దపల్లి ప్రాంతంలో అత్యాధునిక సెమీకండక్టర్ ఫెసిలిటీ ఏర్పాటు చేయాలని గట్టిగా విజ్ఞప్తి చేసినట్లు ఎంపీతెలిపారు. ఈ ప్రాంతంలో ఐటి మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేస్తే పరిశ్రమల విస్తరణకు, ఉపాధి అవకాశాల పెరుగుదలకు విస్తృత అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు.గతంలో తెలంగాణకు రావాల్సిన ఒక సెమీకండక్టర్ ఫ్యాక్టరీ ఆంధ్రప్రదేశ్‌కు తరలిన అంశాన్ని కూడా సభ దృష్టికి తీసుకువచ్చినట్లు తెలిపారు. పెద్దపల్లి ప్రాంత యువత ప్రతిభా వంతులని, వారికి స్కిల్ డెవలప్‌మెంట్ అందించి సెమీకండక్టర్ రంగంలో ఉద్యోగాలు కల్పిస్తే భవిష్యత్తు మరింత బలపడుతుందని అన్నారు.ఈ అంశాల పై ప్రభుత్వం తమకు ఒక విపులమైన ప్రాజెక్ట్ రిపోర్ట్ అందజేసిందని, దానిని పరిశీలించి పార్లమెంట్‌లో విస్తృతంగా చర్చిస్తానని ఎంపీ గారు స్పష్టం చేశారు. పెద్దపల్లి ప్రాంతంలో సెమీకండక్టర్ ఫెసిలిటీ లేదా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెంటర్ ఏర్పాటు దిశగా నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

### అల్విదా నవాబ్ భాయ్

## పేదల పక్షపాతిని, ప్రజా బాంధవుడిని కోల్పోయాం



**-సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్‌కు తీరని లోటు**

**-అంత్యక్రియలకు హాజరైన రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్**

**-సమద్ నవాబ్‌ను కడసారి చూపుకోసం వేలాదిగా తరలివచ్చిన జనం**

**-బైపాస్ రోడ్ ఖబ్రస్థాన్లో జనాజా నమాజ్ ఆచరించి.. అంత్యక్రియలు పూర్తి**





**చురకలు ప్రతినిధి, కరీంనగర్, డిసెంబర్ 10 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, ఇదారా ఏ ఖాదిమానే మిల్లత్ సెక్రటరీ అబ్దుల్ సమద్ నవాబ్ ను కడసారి చూడటం కోసం కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి, కరీంనగర్ పట్టణం నుంచి పార్టీలకతీతంగా ముస్లింలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, లారీ ఓనర్స్ అసోసియేషన్, డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు, పలు స్వచ్ఛంద సంస్థల బాధ్యులు, ప్రతినిధులు, అభిమానులు, జమాత్ లకు అతీతంగా ఇస్లామీయ ధార్మిక పండితులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. హుస్సేనీ పుర నుంచి బైపాస్ రోడ్ వరకు జన ప్రవహంతో కిక్కిరిసి పోయింది. పెద్ద ఎత్తున వాహనాలు రావడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వేలాది మంది అశ్రునయనాల నడుమ కరీంనగర్ బైపాస్ రోడ్ లో సమద్ నవాబ్ పట్టుదలతో, కృషితో నిర్మించిన మస్జిద్ అఫ్జల్ బియాబాని లో వందలాదిమంది ముస్లింల సమక్షంలో ఇస్లామీయ సాంప్రదాయం ప్రకారం చివరగా నమాజే జనాజా ఆచరించి, సమద్ నవాబ్ కృషితో సాధించిన పక్కనే గల ఖబ్రస్తాన్ లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈఅంత్యక్రియల్లో రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ లతో పాటు పలువురు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిలు మాట్లాడుతూ పేద ముస్లింల పక్షపాతిని, ప్రజా బాంధవుడిని సమాజం కోల్పోయిందన్నారు. సమద్ నవాబ్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది నాయకులు కేవలం తమ స్వార్థం కోసం జీవిస్తారని, ప్రజల క్షేమం కోసం, సమాజాన్ని ఉద్ధరించడం కోసం కొందరు నాయకులే పుడతారని, ప్రజాభిమానాన్ని సంపాదించి, పేదల అభిమానాన్ని చూరగొన్న నేతగా, సంఘ సంస్కర్తగా సమద్ నవాబ్ చరిత్ర పుటల్లో నిలిచిపోతారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సమద్ నవాబ్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సమద్ నవాబ్ మరణం తనను కలిచివేసిందని, ఆయన కుమారులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరఫున సంతాపం ప్రకటించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.





# సర్పంచ్ బరిలో... నిరుద్యోగ యువకుడు

**-ఆటోలో తల్లిదండ్రులతో ప్రచారం**

**-ఆకట్టుకుంటున్న గొట్టె అర్జున్ ప్రచారం**



**చురకలు ప్రతినిధి,హుజురాబాద్, డిసెంబర్ 10 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా ఓ నిరుద్యోగ యువకుడు బరిలో నిలిచాడు. ఎలాంటి హంగు ఆర్భాటం,మంది మార్బలం లేకుండా కేవలం తన ఆటోలో తల్లిదండ్రులతో కలిసి అతను నిర్వహిస్తున్న ప్రచారం అందరిని ఆకట్టు కుంటోంది.శంకరపట్నం మండల కేంద్రం కేశవపట్నంలో సర్పంచ్ పదివికి పదిమంది అభ్యర్థులుపోటీ చేస్తున్నారు. ఇందులో గొట్టె అర్జున్ కూడా ఉన్నారు. ఎన్నికలంటేనే ప్రచార ఆర్భాటం ఉంటుంది.డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేస్తారు.జనాన్ని వేసుకుని తిరుగుతారు.ర్యాలీలు,నినాదాలు,పోస్టర్లు,మైకులు ఉంటాయి.అయితే కేశవపట్నం లో పోటీ చేస్తున్న గొట్టె అర్జున్ మాత్రం ఇందుకు విరుద్ధంగా ఆటోలో తల్లి తండ్రులతో కలిసి గ గుర్తు ఉంగరం వేలికి పెట్టుకుని, జెండా,టోపీ ధరించి గడపగడపకి తిరుగుతూ గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు.ఐతే అర్జున్ విద్యా వంతుడు డిగ్రీ పూర్తి చేసాడు.దళిత సామాజిక వర్గానికి చెందిన వాడు.తాను పాత్రికేయునిగా పనిచేసి మండలంలోని గ్రామాల సమస్యలను దగ్గరగా చూశానని తెలిపాడు. సమస్యల పరిష్కారంపై గ్రామాభివృద్ధిపై తనకు విజన్ ఉందని చెప్తున్నాడు.గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, అధికారుల, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాభివృద్ధికి పాటుపడతానని చెప్తున్నాడు.

# ధరణి కన్స్ట్రక్షన్స్ అధినేత ఉప్పుసురేందర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల



**చురకలు ప్రతినిధి కరీంనగర్ డిసెంబర్ 10 :** కరీంనగర్ నగరంలోని బ్యాంక్ కాలని కి చెందిన కాంట్రాక్టర్ ఉప్పు సురేందర్ తండ్రి ఉప్పు లక్ష్మయ్య పటేల్ గత మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ నేడు ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మయ్య చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట మాజీ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ కర్ర సూర్యశేఖర్,మాజీ సుడా డైరెక్టర్ నేతి రవివర్మ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మిడిదిడ్డి నవీన్ తదితరులు ఉన్నారు.

# తాడికల్లో హెూరాహెూరీ

**-విజయం ఎవరిని వివరించేనో?**



**(కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్)**

శంకరపట్నం మండలం తాడికల్ మేజర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో త్రిముఖ పోటీ నెలకొంది. ఎన్నికల ప్రచారం హెూరహెూరీగా సాగుతోంది. మానకొండూరు నియోజకవర్గంలో ఇది ముఖ్యమైన గ్రామం. తాడికల్ లో జెండా ఎగురవేయాలని అధికార కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బి జె పి భావిస్తున్నాయి. ఇక్కడ 3 వేల మందికి పైగా ఓటర్లు ఉన్నారు. కాంగ్రెస్ నుండి దుర్గపు సుజాత, బి ఆర్ ఎస్ నుండి గంట శ్రీవాణి మహిపాల్, బిజేపీ నుండి మాజీ ఎంపీపీ దొంగల విజయ రాములు బరిలో నిలిచారు. మరి కొంతమంది అభ్యర్థులు ఉన్నప్పటికీ ప్రధాన పోటీ వీరి మధ్య ఉన్నట్టు తెలుస్తోంది. తాడికల్ సర్పంచ్ తో పాటు వార్డు సభ్యుల ఎన్నికను ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సీరియస్గా తీసుకున్నారు. ఈనెల 14న పోలింగ్ జరగనుంది. అభ్యర్థులు పెద్ద ఎత్తున ప్రతినిత్యం ప్రచారం నిర్వహిస్తున్నారు. జోరుగా సమీకరణలు సాగుతున్నాయి. పోలింగ్కు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. తాటికల్లో ఎవరు గెలుస్తారనే విషయమై నియోజకవర్గం లో ఉత్కంఠ నెలకొంది.

# స్థంభంపల్లిలో మహిళ దారుణ హత్య...

**-నిందితుడి రిమాండ్**
**-వివరాలు వెల్లడించిన జగిత్యాల డిఎస్పీ రఘుచందర్**








**చురకలు,విలేఖరి,వెల్గటూర్,డిసెంబర్ 10 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్థంభంపల్లిలో మంగళవారం రాత్రి జరిగిన మహిళ దారుణహత్యకు సంబంధించిన వివరాలను జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో వెల్లడించారు. వివరాల్లోకి వెళితే స్థంభంపల్లికి చెందిన మండలి నరేష్ 33 అనే వ్యక్తి ఓ యువతిని వివాహంచేసుకొని జీవనోపాధి కోసం హైదరాబాద్ వెళ్లి సుచిత్ర ఎస్బిఐ కాలనీలోనివాసంఉంటు ఇద్దరు పిల్లలతో జీవిస్తున్నక్రమంలో సుమారు 5 సంవత్సరాల క్రితం నరేష్‌కు మృతురాలు అతినారపుఅలివేలు38, నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పునుంతల మండలం,మామిళ్లపల్లె గ్రామం ఇద్దరు కుమారులు ఉన్న వివాహిత అనునామే సంసారంలో వచ్చిన గొడవలతో భర్తకు విడా కులు ఇచ్చి హైదరాబాద్ లో ఉంటున్న ఈమెతో పరిచయం ఏర్పడి అక్రమ సంబంధంకు దారి తీసింది. దీనితో ఇరువురు సహజీవనం కొన సాగిస్తుండగా విషయం తెలిసిన భార్య రెండు సంవత్సరాలుగా పిల్లలతో సహ వెళ్లి తల్లిదండ్రుల వద్దజీవిస్తుంది. దీనితో భార్య పిల్లలను వదిలి తనను పెళ్లి చేసుకోవాలని మృతురాలు తరచుగా నిందితుడు నరేష్‌తో గొడవపడేదని ,ఆతర్వాత నిందితుడు అలివేలుతో మంచిర్యాలకు మకాంమార్చి 2024 సంవత్సరంలో డబ్బులు అవసరం పడి వీరిద్దరూ కూస లక్ష్మి55అనే వృద్ధురాలినిహత్య చేసి బంగారు నగలు దోచుకెళ్లి పోలీసులకు పట్టుబడి ఆదిలాబాద్ జైలుకు వెళ్లి మూడు నెలల క్రితం తిరిగి వచ్చినట్లు డిఎస్పీ తెలిపారు. మృతురాలుఅలివేలు నిందితుడునరేష్ స్థంభంపల్లి ఇంటికి వచ్చి వివాహం విషయంలో గొడవ పడ్డారు.తనను పెళ్లి చేసుకోవాలని లేకుంటే కుటుంభీ కుల పేర్లు రాసి బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంటా నని బెదిరించిస్తూ గొడవచేయడంతో ఎలాగైనా దీని అడ్డు తొలగించు కోవాలనే ఉద్దేశంతో నిందితుడు నరేష్ రోకలిబండతో అలివేలు తలపై బలంగా బాదడంతో తల పగిలి తీవ్ర రక్త శ్రావమై ఆమె అక్కడికక్కడే మృతి చెందినట్లు,హత్య చేసిన అనంతరం నిందితుడు పోలీస్ స్టేటన్‌లో లొంగి పోయినట్లు,సంఘటన స్థలాన్ని పరిశీలించి,రోకలిబండ,రెండు ఫోన్లు, స్వాదీనం చేసుకొని సిఐ రాం నర్సింహారెడ్డి పర్యవేక్షణలో ఎస్సై ఉదయ్ కుమార్ కేసున మోదుచేసి నిందితుడిని ధర్మపురి ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు డిఎస్ రఘు చందర్ తెలిపారు.

### మొదటి విడత పోలింగ్‌కు

# అన్ని ఏర్పాట్లు పూర్తి



**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, డిసెంబర్ 10 :** మొదటి విడత పోలింగ్ కు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ తెలిపారు. బుధవారం జిల్లాలోని మేడిపల్లి, కథలాపూర్,మల్లాపూర్, ఇబ్రహీంపట్నం,కోరుట్ల,మెట్పల్లి మండలాల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్,రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు,సిబ్బంది బాధ్యతల పంపిణీ,లాజిస్టిక్స్,ఎన్నికల సామాగ్రిని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొదటి విడతలో 7 మండలాల్లో ఎన్నికల ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు, ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అందరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బిఎస్. లత, బి.రాజ గౌడ్, జడ్పీ సీఈవో గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు జివాకర్రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటి కలెక్టర్ కన్నం హర్షిణి, ఎంపిడివోలు, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

### కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

**-సీపీ గౌష్ ఆలం**



**చురకలు ప్రతినిధి , కరీంనగర్, డిసెంబర్ 10 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 11, 2025న జరగనున్న మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ (సీపీ) గౌస్ ఆలం తెలిపారు.
ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం అనంతరం, ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.

**ఎన్నికల వివరాలు:**

**మొదటి విడత మండలాలు (5):** గంగాధర, చొప్పదండి, రామడుగు, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్.

**గ్రామ పంచాయతీలు: 92**

**మొత్తం పోలింగ్ కేంద్రాలు: 866**

**ముఖ్య భద్రతాంశాలు:**

**సున్నిత/సమస్యాత్మక కేంద్రాలు :** గత సంఘటనల ఆధారంగా గుర్తించిన సున్నితమైన పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించడంతో పాటు, వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్లను ఏర్పాటు చేస్తున్నారు.

**బలగాల మోహరింపు:** ప్రతి పోలింగ్ స్టేషన్‌లో స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో (రూట్) రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు.

**స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్:** ఎన్నికలు జరిగే ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**నిషేధాజ్ఞలు:** శాంతిభద్రతల పరిరక్షణ కోసం భారతీయ నాగరిక్ సురక్ష సంహిత (%దీచీూ%) లోని సెక్షన్ 163 కింద నిషేధాజ్ఞలను విధిస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

**పోలింగ్ కేంద్రం నిబంధనలు:** పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల వరకు ప్రచారం, పార్టీ చిహ్నాలు, గుంపుల గుమికూడింపులు పూర్తిగా నిషేధం. పోలింగ్ స్టేషన్‌లో మొబైల్ ఫోన్లు మరియు ప్రచార సామగ్రి అనుమతించబడవని పేర్కొన్నారు.

**పోలీస్ సిబ్బంది కేటాయింపు:** మొదటి విడత ఎన్నికల బందోబస్తు కోసం దాదాపు 782 మంది పోలీసు సిబ్బందిని వినియోగిస్తున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో 06 ఏసీపీలు, 19 ఇన్స్పెక్టర్లు, 40 ఎస్సైలు, 34 హెడ్ కానిస్టేబుల్స్, 392 కానిస్టేబుళ్ళు, 47 స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు, 144 హెూంగార్డ్స్ మరియు 100 మంది బెటాలియన్ స్పెషల్ పోలీసులు ఉన్నారు.

**కమ్యూనికేషన్ & నిఘా:** సమాచారం వేగంగా చేరవేసేందుకు 5 మండలాల్లో అదనంగా రిపీటర్, బేస్ సెట్లను ఏర్పాటు చేసి, వైర్ లెస్ కమ్యూనికేషన్‌ను పూర్తి సంసిద్ధంగా ఉంచారు. పోలింగ్ పూర్తయిన తర్వాత బ్యాలెట్ బాక్స్‌లను రిసీవింగ్ సెంటర్లకు తరలించే ప్రక్రియ కట్టుదిట్టమైన భద్రతల మధ్య, పోలీసుల నిరంతర నిఘాలో జరుగుతుందని సీపీ వివరించారు.

**విజయోత్సవ ర్యాలీలపై నిషేధం:** ఎన్నికల అనంతరం అదేరోజు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అని సీపీ స్పష్టం చేశారు.సీపీ గౌస్ ఆలం ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# శాంతియుత ఎన్నికలే లక్ష్యం



**-పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ డిసెంబర్ 10 :** మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, మంథని డిస్ట్రిబ్యూషన్ సెంటర్ నందు అధికారులకు, సిబ్బందికి ఎన్నికల విధులపై సమగ్ర సమావేశం నిర్వహించబడింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డీసీపీ మాట్లాడుతూ....పోలింగ్ బూతుల్లో భద్రత, రూట్ మొబైల్ టీంలు, రూట్ ఇన్చార్జ్ లు, క్యూ.ఆర్.టీ, స్ట్రైకింగ్ ఫోర్స్ మరియు స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ అన్ని రకాల ప్రత్యేక బృందాలు చేపట్టాల్సిన పనులు, నివారించాల్సిన అంశాలను స్పష్టంగా వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలను కఠినంగా పర్యవేక్షించి వెంటనే చర్యలు తీసుకోవాలి. అభ్యర్థులు, ఏజెంట్లు, రాజకీయ కార్యకర్తల ఒత్తిడి లేదా ప్రలోభాలకు లోనుకాకుండా పూర్తి నిష్పక్షపాతంగా విధులు నిర్వహించాలి. పోలింగ్ స్టేషన్ల వద్ద అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు, మద్యం, డబ్బు, ఉచితాలు పంపిణీ వంటి అక్రమాలపై నిఘా పెట్టాలని, ప్రతి ఓటరు స్వేచ్ఛగా ఎలాంటి భయం లేకుండా ఓటు వేయగల వాతావరణాన్ని కల్పించాలి. చిన్న గొడవలనైనా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పరిష్కరించి, శాంతి భద్రతలకు భంగం కలగకుండా చూడాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, సీఐ బి. రాజు, ఇన్స్పెక్టర్లు, ఎస్ ఐ లు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.